క్లుప్తంగా

అల్లర్లకు పాల్పడితే సహించేది లేదు



ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ మహబూబ్ బాషా

చిన్నమండెం : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని డీఎస్పీ మహబూబ్‌బాషా హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని శ్రీరామ్‌నగర్‌కాలనీలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అల్లర్లకు పాల్పడితే ఎంతటి వారిపైనైనా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చట్టాలనికి లోబడి అందరూ మెలగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రూరల్ సీఐ తులసీరామ్, చిన్నమండెం ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



ఆర్టీసీ సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారి మాబుసుభాన్

రాజంపేట రూరల్ : అగ్నిమాపక వారోత్సవాలు 14వ తేది నుంచి మొదలై నేటితో ముగిశాయి. శనివారం స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లోని సిబ్బందికి అగ్నిప్రమాదాలపై అగ్నిమాపక అధికారి కే మాబుసుభాన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపకశాఖకు చెందిన 08565240299, 99636479554ల నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పెట్రోల్ బంక్ సిబ్బందికి, వాహనదారులకు తెలియజేశారు. అగ్నిమాపకశాఖకు చెందిన టెలిఫోన్ నెంబర్లు, 101 గురించి పెట్రోల్ బంక్ సిబ్బందికి, మేనేజ్‌మెంట్‌కు తెలియజేశారు. అనంతరం గోడపత్రాలను, కరపత్రాలను అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ బీ.శివయ్య, ఎల్ఎఫ్‌బీసీఆర్ సుబ్రమణ్యం, డ్రైవర్/ఆపరేటర్‌లు డీ శివయ్య, సీ నాగూర్‌బాష, ఎఫ్ఎంలు ఎస్ వెంకటసుబ్బయ్య, కే రాజేశ్వర్, హెచ్‌జీలు యు.రాజన్న, జీ.చక్రవర్తి, సీ.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ముఖ్యం

లక్కిరెడ్డిపల్లి : అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అగ్ని ప్రమాద వారోత్సవాలలో భాగంగా శనివారం లక్కిరెడ్డిపల్లిలోని శ్రీ నలంద హైస్కూల్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన, విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విన్యాసాలు ద్వారా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ బాల సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, ఫైర్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయానికి ఎంపిక

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని ఎగువబత్తెనపల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న షేక్ సుహాన ఆరవ తరగతి నవోదయ విద్యాలయానికి ఎంపికైంది. విద్యార్థి షేక్ సుహాన ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాసులు విద్యార్థి షేక్ సుహానను, ఉపాధ్యాయులును ఎంఈఓ వెంకటసుబ్బయ్య అభినందించారు.

సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

చిన్నమండెం : మండల పరిధిలోని కొత్తపల్లె రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా స్వామి, అమ్మవార్లకు వేదపండితులచే సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డన్న, సర్పంచ్ భూమసాని అంజలి, నరేష్‌స్వామి, మాజీ సర్పంచ్ బాదిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాయచోటి : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరిన టీడీపీ, జనసేన కార్యకర్తలు



రాయచోటి : 13వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గడికోట సతీమణి శివలలిత



గాలివీడు : గరుగుపల్లె గ్రామం తమటంవారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి



జగనన్నకు తోడుగా నిలబడదాం

రామాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కి ప్రజలందరూ తోడుగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైందని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. మార్కెట్ యార్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి, జెడ్పీటీసీ రమణ, సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు వెంకటరెడ్డి, మునీర్‌బాష, వెంకట్రామిరెడ్డి, రామాంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి, మహబూబ్ బాష, ఇంతియాజ్, ఆదిరెడ్డి, రాము పాల్గొన్నారు.



రామాపురం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

జగన్ పాలనలో యువతకు పెద్దపీట

రాయచోటి టౌన్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువతకు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం కాటికుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నుంచి సుమారు 40మందికి పైగా యువకులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రాంతం వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి చెందుతుందని నమ్మకంతోనే యువత ఎక్కువగా వైఎస్సార్ సీపీలోకి వస్తున్నారని తెలిపారు. బుసపోగుల వెంకటరమణ, వివ, మనోహర్, గంపాల చింటు, మహేష్, రెడ్డెయ్య, హరిజన్, నాగేంద్ర, సాయి, రెడ్డిశేఖర్, పురుషోత్తం, అందాల శివతో పాటు కాటిమాయకుంట మధు కుటుంబ సభ్యులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి శివమణి శివలలిత

రాయచోటి అర్బన్ : వైఎస్ఆర్‌సీపీకి ఓట్లువేయడం ద్వారా తిరిగి వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత పిలుపునిచ్చారు. శనివారం ఆమె మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, వైఎస్ఆర్ సీపీ నేతలతో కలసి 13వ వవార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం చేశారు. మహబూబ్‌బాషా వీధి, ఉమర్‌మసీదువీధి, చాకలివీధి, పీరాన్‌స్టోర్ జంక్షన్, ఫయాజ్‌వీధి, రాయల్‌బేకరి వీధి, ఆదిల్‌నగర్ లలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ తనభర్త శ్రీకాంత్‌రెడ్డికి ఓట్లు వేసి మరోమారు గెలిపించాలంటూ విన్నవించారు. ఆమె వెంట కౌన్సిలర్లు ఆయేషా, జానం రాధ,రౌనఖ్ హుస్సేన్, నేతలు బేపారి మహమ్మద్ ఖాన్, హబీబుల్లాఖాన్, ఫయజ్ అహమ్మద్, ఇర్షాన్, పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు నాజనీన్ పాల్గొన్నారు.

గుండ్ల చెరువులో..

గాలివీడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదల గుండెలలో వైఎస్ జగన్ కొలువయ్యారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గడికోట సుదీప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గుండ్లచెరువు, గరుగుపల్లె గ్రామాలలో మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి , వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బండి చిన్నరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నపురెడ్డి, సర్పంచ్‌లు ఉమా ప్రభాకర్, చింతంరెడ్డి జానకి రామాంజులురెడ్డి, వాటర్ షెడ్ చైర్మన్ బసిరెడ్డి, రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నడిపిరెడ్డన్న, శివగంగిరెడ్డి, బీసీ నాయకులు శ్రీరాములు, సుధాకర్, వీరా పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె అర్బన్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీ మేడా రఘునాథ తదితరులు

నాగిరెడ్డిపల్లె అర్బన్ ప్రచారంలో ఎంపీ మేడా

రాజంపేట : పేదల కళ్లలో సంతోషం చూడటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి అన్నారు. నాగిరెడిపల్లె అర్బన్‌లోని శనివారం అరవపల్లె, గాంధీనగర్, తోటపాళెం, కాలప్పసర్కిల్, సెయింట్‌జోషప్‌స్కూల్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి సోదరుడు ఆకేపాటి అనిల్‌రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే సోదరుడు భూమనశంకర్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో పేదల సంక్షేమం వందకు వందశాతం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు ఆకేపాటి అనిల్‌రెడ్డి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నేతలు ఆకేపాటి జగదీశ్వరరెడ్డి,గుండుగోపాల్‌రెడ్డి, జెసీఎస్ అసెంబ్లీ ఇన్‌చార్జి నడివీధి సుధాకర్, కాపునేతలు అరిగెమణి, అరిగెల సౌమిత్రి, అరిగెహరిబాబు,సోమిశెట్టి ప్రభాకర్, అరిగెల నాని,సుమన్,బీసీనేతలు గంపాసుధాకర్, గుణయాదవ్,మధుయాదవ్, దళితనేతలు పెనుబాలనాగసుబ్బయ్య, కనకదుర్గయ్య,బ్యాంకునారాయణ, మోడపోతుల సుధా, కాకిచంద్ర, మైనార్టీనేతలు నవాబ్,జాఫర్ బేగ్ జిలానీ, మక్బూల్, మక్కా ఖాదర్‌బాష, మాబాష, ,టైలర్‌రఫీ,ఖాజాహుసేన్ మహిళనేతలు మాధవి,వాణి పాల్గొన్నారు.

26 నుంచి శ్రీ గంగాభవాని అమ్మవారి బ్రహ్మోత్సవాలు



శ్రీ గంగాభవాని అమ్మవారి మూల విరాట్

సిద్దవటం : మండలంలోని మాధవరం–1 గ్రామ పంచాయతీ శివారులోని బంగారుపేట గ్రామ సమీపంలో వెలసిన శ్రీ గంగాభవాని అమ్మవారి 32వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 నుంచి జరుగుతాయని ఆలయ ఫ్యామిలీ ట్రస్టు అధ్యక్షుడు మాడా పెద్దసుబ్బరాయుడు, రామక్రిష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ 26వ తేదీన శుక్రవారం అమ్మవారికి గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ గంగాభవాని అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన లక్ష కుంకుమార్చన పూజలు, పూజలో పాల్గొన్న స్త్రీలందరికి అమ్మవారి ప్రసాదాలు అందజేస్తారన్నారు. 27వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటలలోపు మహాపూర్ణాహుతి, మంత్రపుష్పం, మహదాశీర్వచనం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన మహోత్సవం, సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆదివారం అమ్మవారికి బోణాలు, మొక్కుబడులు చెల్లింపు కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ఆకట్టుకుంటున్న టీటీడీ ఆలయాల విశేషాలు





ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీటీడీ ఆలయాల ఫ్లెక్సీల ప్రదర్శన

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీటీడీ ఆలయాల విశేషాలు, చరిత్రను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వైభవాన్ని చారిత్రక, పౌరాణిక ప్రాశస్త్యాన్ని తెలిపే ఫ్లెక్సీలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా ఉన్న 70 టీటీడీ ఆలయాల చరిత్ర ఫొటోలతో కూడిన అంశాలకు సంబంధించి ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. భక్తులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ప్రత్యేక ఆకర్షణగా టీటీడీ పుస్తక విక్రయశాల..

ఆలయ ప్రాంగణంలో టీటీడీ పుస్తక విక్రయశాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ పుస్తక విక్రయశాల తెరిచి ఉంటుంది. ఇందులో పలు ఆధ్యాత్మిక గ్రంథాలు, శ్రీవారి ఆలయ చరిత్రను, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే పుస్తకాలు, శ్రీ క్రోధినామ సంవత్సర పంచాంగం, అగరబత్తులు అందుబాటులో ఉన్నాయి. అదే విధంగా పుస్తక విక్రయశాలలో అపురూపమైన శ్రీదాంధ్ర మహాభారతం, పోతన భాగవతం, వాల్మీకి రామాయణంతోపాటు హరికొలువు, సిరికొలువు తదితర పుస్తకాలు కలిపి మొత్తం 150 తెలుగు ప్రచురణలు ఉన్నాయి. మొత్తం 120 ప్రచురణలు అందుబాటులో ఉన్నాయి.

రైల్వే కేంద్రం పురోభివృద్ధికి కృషి

– రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి వెల్లడి

రాజంపేట: ఉభయజిల్లాలో ప్రాముఖ్యమైన నందలూరు రైల్వేకేంద్ర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి అన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సోదరుడు భూమన శంకర్‌రెడ్డికి సంబంధించి సెయింట్ జోసఫ్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ ఆవరణలో పలువురుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా ముందు ఆగుతున్న రైళ్లకు హాల్టింగ్ ఎత్తివేశారని, వాటన్నింటికి కూడా హాల్టింగ్ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నందలూరు రైల్వేకి ఏ విధంగా అభివృద్ధి చేస్తే గుర్తింపు వస్తుందనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎన్నికల అనంతరం రైల్వేబోర్డు చైర్మన్, దక్షిణమధ్యరైల్వే జనరల్‌మేనేజరును కలిసి మరోమారు నందలూరు పురోభివృద్ధికి వినతులను అందచేస్తానన్నారు. ఎంపీ వెంట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అనిల్‌రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ గడికోట ఉషాసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు గంపా సుధాకర్, నడివీధిసుధాకర్, అరిగెమణి, గుణయాదవ్, సౌమిత్రి,సోమిశెట్టి ప్రభాకర్, పెనుబాల నాగసుబ్బయ్య, నాయనపల్లె అనుదీప్,కాకిచంద్ర, మైనార్టీ నాయకులు నవాబ్, టైలర్ రఫీ, జాఫర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.



నందలూరులో మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రచారం

రాయచోటి టౌన్ : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాటిమాయకుంట, గుంటిమడుగు, బొట్లచెరువు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా మహిళలు కర్పూర హారతులు పట్టి నుదిటిన కస్తూరి తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు గత పాలనలో జరిగిన ఇబ్బందులను.. ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థిగా మిధున్‌రెడ్డికి మరో ఓటు రెండు ఫ్యాన్ గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్, సర్పంచ్ వెంకటేష్, శంకర్‌రెడ్డి మాజీ సర్పంచ్ ఖాదర్ వలి, రమణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దేవనాథరెడ్డి, బాబు రెడ్డి, జుల్ ఫ్కర్దీన్, మాధవరం రమేష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి. సాయిపీర్ ఖాదర్ వలి, అక్బర్ బాష, పెద్ద రెడ్డెప్ప, వెంకటరమణ, ఆంజనేయులు, మనోహర్, రామాంజులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

రాయచోటి : రాయచోటి రూరల్ మండలం, యండపల్లి గ్రామం, బోయపల్లెలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి సమక్షంలో 10 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో రేపన చంద్ర యోగి, హరి, రవి, సూరి, మల్లికార్జున ఉన్నారు.

విద్యతోనే పేదరికం లేని సమాజం

రాజంపేట టౌన్ : విద్యతోనే పేదరికం లేని సమాజం సాధ్యమవుతుందని మండల విద్యాశాఖ అధికారులు కొండూరు రఘునాథరాజు, సుబ్బరాయుడు, ఆర్‌పీ జీ.భానుమూర్తిరాజు తెలిపారు. మండలంలోని ఎన్టీఆర్ కాలనీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఆ పాఠశాల హెచ్‌ఎం మల్లు నరసారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. ఎన్టీఆర్ కాలనీలో ఉండేదంతా దినసరి కూలీలని, అయినప్పటికి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తుండటం ఎంతైనా అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు ఇదే విధంగా తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించే వరకు విశ్రమించకూడదని తెలిపారు. ఇక్కడి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదువు చెబుతుండటం వల్ల విద్యార్థులంతా క్రమశిక్షణతో చక్కగా చదువుతుండటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.నరసారెడ్డి, తుమ్మల అగ్రహారం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అరవ ఉమామహేశ్వరరావు, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు రమణ, ఉపాధ్యాయులు బీ.పరిమల, రాజేష్, ఎస్.శ్రీనివాసులు, యూ.రామచంద్ర, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ కొండూరు రఘునాథరాజు

ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి



ఓబులవారిపల్లె: ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



పుల్లంపేట: ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్, ఎంపీడీఓ తదితరులు

ఓబులవారిపల్లె : ప్రతిపౌరుడు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎంపీడీఓ కుళాయి స్వామి పేర్కొన్నారు . శనివారం మండల కేంద్రంలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీఓ కుళాయి స్వామి, స్వయం సహాయక బృందాలు, అంగన్ వాడీ టీచర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుళాయి స్వామి మాట్లాడుతూ ఓటుహక్కు ద్వారా తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఐసీడీసీ మండల సూపర్ వైజర్ అనుసూయమ్మ, సిబ్బంది ఏబీఎస్ ఆర్ముగం, స్వయం సహాయక మహిళలు, మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఎంఈఓ రెడ్డయ్య, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఆర్ఐ రామ్మోహన్ నాయుడు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ ఇంద్రాణి అన్నారు. శనివారం అంగన్ వాడీ కార్యకర్తలు, బూత్‌లు అధికారులతో తహశీల్దార్ కార్యాలయం నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద మానవహారం కూడా ఏర్పాటు చేశారు. సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి పాల్గొన్నారు.

ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన

పుల్లంపేట : పుల్లంపేట తహశీల్దార్ కార్యాలయంలో శనివారం తహశీల్దార్ వెంకటనారాయణ, ఎంపీడీఓ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులచే మానవహారం, ర్యాలీ చేశారు. ఎంఈఓ చక్రధర్ రాజు, ఆర్ఐ నవీన్ కుమార్, వీఆర్ఓ సోమశేఖర్ రెడ్డి, అంగన్ వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ

చిన్నమండెం : మండల కేంద్రంలోని చిన్నమండెం కస్పాలో స్వీప్ అక్టివిటీ ప్రోగ్రామ్ ద్వారా ఓటర్లకు ఓటుహక్కుపై అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఓటు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఈఓపీఆర్‌డీ, సచివాలయం సిబ్బంది, వీఆర్‌ఓలు, పాల్గొన్నారు.

నేడు మండల కేంద్రంలో ప్రచారం

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలో ఆదివారం వైఎస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు సాయికిషోర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రచారానికి ఎమ్మెల్యే కొరముట్ల హాజరువుతారని, ఉదయం 7 గంటలకు ప్రచారాన్ని ప్రారంభిస్తామని వారు తెలిపారు. కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు హాజరు కావాలని వారు కోరారు.

మరోసారి సీఎంను చేసుకుందాం



ముద్దా బాబుల్ రెడ్డితో మాట్లాడుతున్న మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుల్లంపేట : పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డిని శనివారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు కలిసి గంటపాటు చర్చలు జరిపారు. 2024 ఎన్నికల్లో కొరముట్లశ్రీనివాసులను, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అలాగే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని వారన్నారు. కార్యక్రమంలో ఎస్. సుదర్శన్ రెడ్డి, బీకే మణి, పుల్లంపేట మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



గుండ్లచెరువు గ్రామం వడ్డెపల్లెలో వైఎస్సార్‌పీపీలోకి చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

గాలివీడు : గుండ్లచెరువు వడ్డెపల్లెలో వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు మండల ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాడిపత్రి వెంకటరమణ, చిన్నరెడ్డన్న, జి.శ్రీనివాసులు, చంద్రగిరి నారాయణ, తిరుపతి ఆదినారాయణ, సి.రామణయ్య, రేపన నారాయణ, వల్లపు పుల్లయ్య, రమణయ్య, దేరంగుల సీతక్కలతో పాటు పలు కుటుంబాలు పార్టీలోకి చేరాయి. జగన్ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ ఫలాలు పూర్తి స్థాయిలో అందడంతో వైఎస్సార్‌సీపీ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరినట్లు వారు తెలిపారు.